తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
బుధవారం 23 ఏప్రిల్ 2025
పేజీలు : 8



# సమస్యల పరిష్కారంలో తాత్సరం సహించేది లేదు

## అత్మీయ భరోసాకు అతీగతిలేదు

## కారేపల్లిలో సీపీఐ(ఎం) ధర్నా



**కారేపల్లి, ఏప్రిల్22( జనంసాక్షి) :** ప్రజాసమస్యలపై ప్రభుత్వం తాత్సర్యం చేస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజాసమస్యలపై నిర్వహించిన సర్వేలో వెలికి వచ్చిన సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యాలయలం నుండి ప్రదర్శనగా మండల కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజాసమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. గ్రామాలలో తిష్టవేసిన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు.పారిశుద్యం, డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని, అంతర్గత రహదారులు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, నిధులు ఇవ్వకపోవటంతో వీధి దీపాలు వెలిగించే నాధుడు లేకుండా పోయారన్నారు. ఏజన్సీ, అధిక జనాభ ఉన్న మండలంలో సరైన వైద్య సదుపాయాలు లేవని, కారేపల్లి పీహెచ్సీని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. అధికారంలో రావటమే ఇందిరమ్మ పక్కా ఇండ్లు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి 15 నెలలు గడిచిన పునాదులు కూడా ప్రారంభించలేదన్నారు. 6 గ్యారంటీలు, 420 హామీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకోవటం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా మధ్యలోని ఆపేశారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అతీగతిలేదన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఏజన్సీ గ్రామాల్లో రహదారులు కంకరతేలి నడకకే అవస్థలు పడుతున్నారన్నారు. అనంతారంగేటు - చీమలవారిగూడెం, రేగులగూడెం - రామకఅష్ణాపురం, రేలకాయలపల్లి - ఫైల్‌తండా, మాణిక్యారం - మొట్లగూడెం లింక్ రోడ్లు ఏండ్ల తరబడి బీటీలకు నోచుకోవటం లేదన్నారు. సీతారామప్రాజెక్టు క్రింద భూమి కోల్పోతున్న రైతులకు భూ నిర్వాసిత చట్ట-2013 ప్రకారం పరిహారం చెల్లించాలని, బుగ్గవాగు చెక్ డ్యామ్ బాధితులకు పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కారేపల్లి డీగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ బిల్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, నాయకులు తలారి దేవప్రకాష్, తుమ్మోజి రామ్మూర్తి, కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, సూరభాక ధనమ్మ, దాసరి మల్లయ్య, యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, కల్తి రామచంద్రయ్య, కేసగాని ఉపేందర్, పండగ కొండయ్య, కరకపల్లి రాయమల్లు, సురభాక సర్వయ్య, అన్నారపు కఅష్ణ, ఎస్‌కె.సైదులు, మేస్త్రి సైదులు, ఈసం సలీం, బానోత్ కిషన్, పాపినేని నాగేశ్వరరావు, ధరావత్ వినోద్ కుమార్, భూతం రామచందర్, పొట్లకాయల రమేష్, చల్లా మల్లమ్మ, భూక్య రమేష్, జాటోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని

### మొక్కలు నాటిన కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ హనుమంత రావు మొక్కలు నాటారు. కలెక్టర్ తో పాటుగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి, జెడ్పీ సిఈఓ శోభారాణి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్సి ఈడీ శ్యామ్ సుందర్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య, హౌసింగ్ పిడి శ్రీరాములు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి మొక్కలు నాటారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగిందని ఆరోజు దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేస్తారన్నారు. తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైందని ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడిందన్నారు.తద్వారా భూమి రక్షింపబడుతుందని వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యత తో మొక్కలు నాటాలన్నారు.

# విద్య వల్ల జ్ఞానం నైపుణ్యం విలువలను పెంపొందిస్తుంది

- విద్యార్థులకు ప్రాథమిక విద్యనే పునాది..
- ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు..
- చిత్తలూరి వెంకట్రాం నరసమ్మ ప్రధానోపాధ్యాయురాలు

**తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

విద్య నేర్చుకోవడం వల్ల మనిషిలో జ్ఞానం నైపుణ్యం విలువలను పెంపొందిస్తుందని దీనివల్ల సమాజంలో మార్పు తీసుకురావడంలో విద్య ఒక ప్రత్యేక సాధనమని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట నరసమ్మ అన్నారు.మండల పరిధిలోని వెంబడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నీ మేరకు ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గట్టి పునాదియే ప్రాథమిక విద్య అని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తమ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను మిగతా 2లో



# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

- ఈనెల 27న బీఆర్ఎస్ సభకు గులాబీ సైన్యం కదలి రావాలి
- గుజ్జ యుగంధర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనంసాక్షి):** సంవత్సరం కాలం కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ. కొడుతున్నారని ప్రజలు మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సభ ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో పార్టీ కార్యకర్తల తో కలిసి మాట్లాడారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గులాబీ సైన్యం లక్షలాదిగా కదలిరావాలని ఆయన పిలుపు ఇచ్చారు టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కనీ విని ఎరుగని రీతిలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని పార్టీ కార్యకర్తలు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు., తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుఅయి 25సంవత్సరాల పూర్తి అయిందని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన ఘనత విజన్ ఉన్న నాయకుడు కేసిఆర్ అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి అనంతరం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు ప్రజలు కష్టాలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అని చెప్పి అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబంధు. రైతు బీమా. మహిళలకు స్కూటర్లు. తులం బంగారం. ఆసరా పెన్షన్ల పెంపు. తదితర హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. రైతులకు సరైన సమయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు రప్పించుటలో విఫలం కావడం వల్లే రైతుల మిగతా 2లో



# మిత్రుడి కుటుంబానికి 38 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

తమతో చదువుకొని పోలీసు ఉద్యోగం చేస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన మిత్రుడు రమేష్ కుటుంబానికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో మరణించిన తమ బాల్యమిత్రుడు దేగవత్ రమేష్ రాథోడ్ కుటుంబానికి మంగళవారం తుంగతుర్తిలో రమేష్ రాథోడ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను కలిసి రూ.38వేల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు పెండెం శ్రీనివాస్, కటకం ఉప్పలయ్య, కునియత్ నవీన్, అంబటి శ్రీను, నాగమణి, లక్ష్మీ, ప్రమీల, ఉస్మాన్, భాస్కర్, దేవేందర్, నాగయ్య, ముత్తయ్య, బ్రహ్మచారి, శ్రీరాములు, సత్యనారాయణ, విద్యాసాగర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






**రామన్నపేట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మండలంలోని కక్కిరేణి గ్రామంలో మంగళ వారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి గ్రామ పెద్దలు సహకారం అవసరమని, జిల్లాలోనే ఉన్నతమైన స్థానం ఉన్న పాఠశాలను అన్ని అవకాశాలు కల్పించుకొని ఈ విద్యా సంవత్సరం 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశానికి పరీక్ష రాసి పది మందికి పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి అందులో ఆరుగురికి మొదటి విడతలోనే మంచి గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రవేశం లభించింద న్నారు. కావున ఉన్నతమైన విద్యా ప్రమాణాలతో కూడిన పాఠశాలను గ్రామస్తులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యా యుల కృషిని అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పాఠశాలకు వివిధ రకాలుగా సహకరించిన దాతలను ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళి కృష్ణ , ఉపాధ్యాయులు గణేష్ ,గోపాల్ రెడ్డి , కృష్ణ స్వర్ణలత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు , గ్రామ పెద్దలు పిట్ట కృష్ణారెడ్డి , రాంరెడ్డి , సోమేశ్వంరావు , వేముల సైదులు , మిర్యాల రామకృష్ణ , అంకిరెడ్డి వెంకన్న , చిల్ల మధు , తేడ్ల రాజ్ కుమార్ , గుండు సైదులు , చిల్ల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

తుంగతుర్తి, ఏప్రిల్ 22,(జనం సాక్షి):

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజేఆఫ్) రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల చేత పనులు చేయిస్తూ, చాలీచాలని జీవన భృతితో జీవనాలు సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టు కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ మండల జర్నలిస్టులు పోలేపాక రామచంద్రు, ఇరుగు సైదులు, గుండగాని రాము, రామకృష్ణ, షేక్ దస్తగిరి, కొండగడుపుల ఉమేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిఆర్డిఓ శేఖర్ రెడ్డి

గుర్రంపోడు ఏప్రిల్ 22 (జనంసాక్షి)

గుర్రంపోడు మండలంలోని కాచారం, కోయిగూరోని బావి, చామలోని బావి, వట్టికోడు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఏ శేఖర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోల్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, క్వింటాకు హమాలి రూ.45 మినహా ఒక్క రూపాయి కూడా అదనంగా ఎవరికి ఇవ్వవద్దని రైతులకు సూచించారు. ఆయా గ్రామాల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి ప్రతిరోజు మ్యాచర్ చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగే విధంగా చూడాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించినా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఏపిఎం యాదయ్య, సీసీ శేఖర్, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

వరి పంటలు ఎండిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి దశ దిశ చూపిన ఘనత కేసీఆర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఉచిత కరెంటు, పింఛన్లు, ప్రతి గ్రామంలో స్మశానవాటికలు నిర్మాణం చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హౌరా అనిపించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని కొనియాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో జరగనున్న రజతోత్సవ బహిరంగ సభకు స్వచ్ఛందంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, దొంగరి శ్రీను, దుర్గయ్య గౌడ్, గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, గోపగాని శ్రీను, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని వెంకన్న, గాజుల యాదగిరి నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, పూర్ణనాయక్, విజ్జు నాయక్, శ్రీకాంత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య వల్ల జ్ఞానం నైపుణ్యం విలువలను పెంపొందిస్తుంది

చదువుల్లో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి ,జానపద పాటలకు, నృత్య ప్రదర్శన చేసి అలవరించారు. నాటి మహనీయుల చారిత్రక పాత్రలను ఏకపాత్రాభినయం ద్వారా పోషించి ఆలోచింపజేశారు. అలాగే సోది చెబుతాం,మాయల మాంత్రికుడు, ప్లాస్టిక్ భూతం, చాకలి ఐలమ్మ వంటి.. నాటికలను అద్భుతంగా ప్రదర్శించి ఆశ్చర్యపరిచారు,అలరించారు. ప్రభుత్వ పాఠశాలలో, ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య అందుతుందని, దానికోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు పాఠశాలలో బోధిస్తున్నారని, వివిధ రకాల ప్రవేశ పరీక్షలకు తరగతుల వారిగా తర్ఫీదునిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థు క్రీడా పాఠశాల,గురుకుల,సైనిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేయాలని,విద్య, క్రీడలు,ఇతర రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో లను, షీల్డ్ లను బహూకరించి ఆశీర్వదించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన నాటికలకు,పాటలకు కొరియోగ్రఫీ చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ఆయన కృషిని కొనియాడారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వేసిన తూర్పు కొండల సూర్యుడు అనే జానపద నృత్యం ఎంతగానో ఆకర్షించింది.ఈ వార్షికోత్సవ వేడుకలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, వాలంటీర్లు శీలోజు రమాదేవి అబ్బగాని మంజుల పాల్గొన్నారు.

# ఘనంగా కొప్పుల వేణారెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా బాణసంచా కాల్చి రైతులకు, కార్మికులకు అల్పాహారం, మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు కల్పించాలని, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్లు గునగంటి వంశీ, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల సత్యనారాయణ, ధరావత్ వీరన్న నాయక్,మాజీ డైరెక్టర్ ముప్పారపు నాగేశ్వరరావు, నాయకులు రుద్రంగి రవి, నూకల మధుసూదన్ రెడ్డి, తన్వీర్ పాషా, బజ్జూరి దయాకర్, చల్లా సత్యనారాయణ, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కంటమహేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట,మహా అన్నదానం

## హాజరుకానున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు

**ఖమ్మం (జనంసాక్షి) :**
శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, కొండవనమాల గ్రామంలో వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి ల విగ్రహ లకు బుధవారం ఉదయం ప్రాణ ప్రతిష్ట జరగనుందని వత్సవాయి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మహొత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం కన్నుల పండువగా జరిగింది. అనంతరం గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హొమం నిర్వహించారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి రేణుక దంపతులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. గ్రామస్థులతో పాటు వారి సమీప బంధువులు కూడా రావడంతో సందడి వాతావరణం నెలకొంది.. ఎవరికి అసౌకర్యం కలగకుండా వత్సవాయి రవి రేణుక దంపతులు





సకల ఏర్పాట్లు చేశారు. కాగా బుధవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం జరగనుందన్నారు. కఈ మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులందరూ రవి హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు. . సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్ట తంతూ ముగుస్తుందని పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు

**కల్లూరు ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ మంగళవారంప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ,ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. కల్లూరు లోని ప్రతిభ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో శిరసాని నవదీప్ 991/1000 స్టేట్ ర్యాంక్, పాలెం రమ్య స్ఫూర్తి 990/1000 స్టేట్ ర్యాంక్, కత్తి మహేశ్వరి 984/1000 స్టేట్ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం బైపిసి ఇంగ్లీష్ మీడియం విభాగంలో గంగదేవుల వర్షిణి 986/1000 స్టేట్ ర్యాంక్ , కోట శరణ్య 867/1000, ద్వితీయ సంవత్సరం సిఇసి విభాగంలో కంచపోగు గోపీచంద్ 845/1000, మొదటి సంవత్సరం ఎంపీసీ అనుమాల శ్రీ కావ్య 456/470, జాలా కృష్ణవంశీ 449/470, రమణ శశిధర్ 445/470, బైపిసి విభాగంలో దారా మార్టిన్ విద్యా రాజ్ 421/440, చింతపల్లి ప్రియాంక 418/440, సీఇసీ విభాగంలో పోతురాజు నిహారిక 475/500, పోతురాజు సుష్మ 467/500 పైన వివరించిన విధంగా స్టేట్ ర్యాంకులు సాధించారని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు తెలియజేశారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులనుప్రతిభ ఎడ్యుకేషనల్ సోసైటీ సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు, ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ విద్యావేత్త లక్కినేని ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు అభినందించారు. అదేవిధంగా కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన. కిన్నెర వివేక్ వాసుదేవ్ సెకండ్ ఎంపీసీ-989/1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. కన్నా - ఉపేందర్ సెకండ్ హెచ్ ఈసి 964/1000 మాలోతు - భవాని సెకండ్ ఎంపీసీ 898/1000 కోట. సుజిత సెకండ్ బైపిసి 878/1000 బోగిన బోయిన. ఉమ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ 440/470.అవులూరి నవ్య ఫస్ట్ ఇయర్ ఎంపీసీ- 436/470 ర్యాంకులు సాధించి సత్తా చాటారు అదేవిధంగాకల్లూరు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఇంటర్ సెకండియర్ లోఎం నందిని సెకండ్ ఎంఈసి 966/1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. జి కవిత సెకండ్ సిఇసి-918/1000 వి మౌనిక సెకండ్ సిఈసి914/1000 కే భార్గవి సెకండ్ సిఇసి 909/1000 5. వైష్ణవి సెకండ్ సీఈసీ 905/1000 జిపిఎ గ్రేడులతో ర్యాంకులు సాధించారు ఇంటర్మీడియట్ ఫస్టియర్లో 450కి పైగా మార్కులు సాధించిన వారు బి. హేమ వర్షిణి - 473/500 వి.ప్రణతి 457/500 సిహెచ్ నవ్య శ్రీ455/500 సిహెచ్. శ్రీవిద్య 454/500 . ఎస్ జోష్ణ- 448/500) ర్యాంకులు సాధించి ప్రభుత్వ కళాశాలలకు గుర్తింపు తీసుకురావడం పట్ల ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



# కల్లూరు ని మున్సిపాలిటీగా చేస్తూ జీవో విడుదల

**కల్లూరు ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ ని మున్సిపాలిటీ గా చేస్తూ మంగళ వారం రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇచ్చిన హామీ మేరకు కల్లూరు మున్సిపాలిటీ చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కల్లూరు మున్సిపాలిటీ చేయాలని ప్రతిపాదన పంపించటం జరిగింది. కల్లూరు పంచాయతీలో కల్లూరు జీడిపిపల్లి ఖాన్ ఖాన్ పేట శ్రీరాంపురం ఉండగా ప్రస్తుతం మున్సిపాలిటీగా చేయటంతో కప్పల బంధం పుల్లయ్య బంజర, తూర్పు లోకవరం ,పడమర లోకావరం, కిష్టయ్య బంజర, హనుమతండ, వాచ్య నాయక్ తండ, గ్రామపంచాయతీలను కూడా మున్సిపాలిటీలో కలుపుతూ స్థానిక గ్రామపంచాయతీ నుండి తీర్మానం పంపించడం జరిగింది తీర్మానం ప్రకారం అసెంబ్లీలో ప్రతిపాదించడంతో ప్రభుత్వం తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించడం జరిగింది .రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో కల్లూరు మున్సిపాలిటీగా మారింది . ఈ నేపధ్యంలో జిల్లా మంత్రులకి స్థానిక శాసనసభ్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# ఇందిరా డైరీ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**చింతకాని , ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
చింతకాని జడ్పీఎస్ఎస్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఇందిరా డైరీ పై అవగాహన సదస్సులో ఇందిరా డైరీ మానటరింగ్ అధికారి పర్సన్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకంలో డ్వాక్రా సంఘాలకు గేదెలను పంపిణీ చేసి, గేదల ద్వారా వచ్చే పాలను అమ్ముకొని వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించిందని దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క దీనిపై సురవ తీసుకొని మహిళలను అభివృద్ధి పదాలు నడిపించాలని ఈ కార్య క్రమం చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి మహిళ గేదెలను మేపుకొని తద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ వారు అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాంజీ, ఏపీఎం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారి మనోహర్, మాజీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మజీద్ చెన్నకేశవ దేవాలయం చైర్మన్ ఎడ్లపల్లి



శ్రీనివాసరావు, సిపిఎం మండల నాయకులు దేశ బోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు, సిసి అనురాధ, భాస్కర్, వి వో అద్యక్షులు సరిత, ప్రసన్న, లక్ష్మీ వి వో ఏ లు పుష్ప రిజ్వా న, అరుణ, మస్తానమ్మ, తుమ్మల సులోచన, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎస్సి హెల్త్ కేర్ ను రద్దు చెయ్యాలి

**మేళ్లచెరువు( జనంసాక్షి )**



లేబర్ కార్డు ఉన్నవాళ్లకు రక్త పరీక్షల పేరుతో మోసం చేస్తున్న సిఎస్సి హెల్త్ కేర్‌ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మేళ్లచెరువు మండల అధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సిఐటియు అనుబంధ సంఘం మండలం కమిటీ సమావేశం ప్రధాన రహదారి వెంట జరిగినది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మేడే కార్యక్రమాలు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నిర్వహించాలని అన్నారు. సిఎస్సి హెల్త్ కేర్ ఒక బూటకమని కార్డు వెరిఫికేషన్ అని ఫోన్లు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని బ్లడ్ శాంపిల్ యూరిన్ మాత్రమే శాంపిల్స్ గా తీసుకొని కోట్ల రూపాయలను కాజేస్తున్నారని మండిపడ్డారు. సిఎస్సి హెల్త్ కేర్ను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలని బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు మాత్రమే ఖర్చు చేయాలని 60 సంవత్సరాల దాటిన కార్మికులకు ?5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల పిల్లల చదువులకు కాలర్ షిప్, ఇల్లు లేని కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మేడే జయప్రదం చేయాలి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎస్కే అసాం సాయిబు మండల ప్రధాన కార్యదర్శి డి.శ్రీను మండల కోశాధికారి జి.రాము మండల కన్వీనర్ మహిళా సంఘం పార్వతి రంగమ్మ మండల సహాయ కార్యదర్శి గంగరాజు సలహాదారులు ఎస్కే బిక్క మండల కమిటీ సభ్యులు నాగులు సైదులు తిరుపతి నాయక్ ఠాగూర్ నాయక్ కార్మికులు పాల్గొన్నారు.




# ఆరోగ్యమే మహాభాగ్యం

**మేళ్లచెరువు( జనంసాక్షి)**
మేళ్లచెర్వు లో ఆయుర్వేద హాస్పిటల్ లో ఆరోగ్యం అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.. ఆయుష్ డిపార్ట్మెంట్ అపోయింట్ చేసిన యోగ మాస్టర్ నరసింహ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. కార్యక్రమం లో వారు మాట్లాడుతూ సరైన ఆహారం, నిద్ర, శరీరానికి తగినంత శ్రమ ఆరోగ్య పరిరక్షణకి చాలా అవసరం అని, పిల్లలు పెద్దలు అందరూ కూడా ఈ ఎండాకాలం లో తగు జాగ్రత్తలు తీసుకొని అనారోగ్యాలు రాకుండా కాపాడుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ నరసింహ రావు, స్కూల్ టీచర్స్ మరియు పలువురు గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొన్నారు.

# భూబదలాయింపు ప్రక్రియ సరైందికాదు

- అధికారిపార్టీ రియాల్టర్లతోనే అనేక సమస్యలు
- విలేకరుల సమావేశంలో భూబాదితులు, సీపీఐ నేతలు



**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 22(జనంసాక్షి)**
ఇటీవల మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ యందుగల మద్దులపల్లి గ్రామానికి చెందిన పెందుర్తి కృష్ణవేణికి సంభందించిన భూ బదలాయింపు ప్రక్రియ సరైన రీతిలో జరగలేదని కృష్ణవేణి కుమార్తెలు ఆరోపించారు. మంగళవారం మద్దులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చావా జగన్మోహిని, నల్లపునేని మాధవి, కొల్లి లక్ష్మికుమారిలు మాట్లాడారు. తమ తల్లితండ్రులకు ఐదుగురు మహిళలు, ఒకరు పురుషుడు సంతానంగా ఉండటం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం తమ తల్లి, తండ్రితో పాటు అన్న పెందుర్తి శ్యాంప్రసాద్లు సైతం చనిపోవడం జరిగిందన్నారు. గత ఏడాది చనిపోవడానికి ముందు తమ తల్లి పేరుమీద అదే గ్రామంలో ఐదు ఎకరాలు రెండుగుంటల భూమి ఉందన్నారు. తమకు తెలియకుండానే ఆట్టి భూమిని తమ తల్లి వారసులమైన మాకు చెప్పకుండానే శ్యాంప్రసాద్ కుమారుడు పేరుపై భూ బదలాయింపు జరిగిందని, ఆ వెంటనే తరిగి అట్టి భూమిని మరొకొందరి పేరుపై బదలాయింపులు జరిగాయన్నారు. ఈ తతంగం మొత్తం మా గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకుల ప్రమేయంతోనే జరిగిందని వారు ఆరోపించారు. తమ కుటుంబంలో చిచ్చుపెట్టి, సంభందిత అధికారులను ఏమార్చి నకిలి దృవీకరణ పత్రాలతో మోసానికి తెరలేపార న్నారు. గత కొద్ది రోజులుగా గ్రామంలో అధికార పార్టీకి చెందిన కొందరు రియాల్టర్లు వక్రమార్గంలో అనేక పథకాలు రచించి భూములను కొల్లగొడుతూ ఉమ్మడి కుటుంబా లలో చిచ్చురేపుతున్నారని సీపీఐ నేతలు రంగారావు, జానీలు అవేదన వ్యక్తం చేశారు. భూముల విలువ పెరగడంతో అమాయక గ్రామ ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఇలాంటి దుశ్చర్యలు ఒడిగతున్న నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణవేణికి సంభందించిన భూ వ్యవహారంలో ఉన్నతాదికారులు జోక్యం చేసుకొని తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పలువురు కృష్ణవేణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 697 ర్యాంక్ సాధించిన కల్లూరు మండల వాసి భానోత్ నాగరాజు





**కల్లూరు ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని వాచ్య నాయక్ తాండ గిరిజన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు పంతులు నాయక్ మారోని దంపతుల కుమారుడు బానోతు నాగరాజు మంగళవారం విడుదల చేసిన సివిల్స్ 2024 తుది ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 697 ర్యాంకు సాధించి సత్తా చాటాడు. నిరుపేద కుటుంబానికి చెందిన భానోత్ నాగరాజు ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు కల్లూరులోని ప్రైవేటు పాఠశాలలో చదివి 6 నుంచి 10వ తరగతి వరకు పాలేరులోని నవోదయలో విద్యను అభ్యసించాడు. ఇంటర్మీడియట్ ఎంపీసీ విజయవాడలోని చైతన్య కళాశాలలో చదివాడు. తదుపరి హైదరాబాదులోని వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (ఈ ఈ ఈ) పూర్తి చేశాడు. గత మూడు సంవత్సరాలుగా ఢిల్లీలో కోచింగ్ తీసుకుంటూ సివిల్స్ కోసం ప్రిపేర్ అయ్యారు. నాగరాజు కృషి పట్టుదలకు సివిల్స్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించే విధంగా ప్రోత్సహిస్తూ ఇటీవల రాజీవ్ సివిల్స్ అభయాసం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై సమక్షంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కల్లూరు మండల పరిధిలోని గిరిజన గ్రామం వాచ్య నాయక్ తండా కి చెందిన బానోత్ నాగరాజు సివిల్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు లేదు



**కల్లూరు ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని కాంగ్రెస్ మండల కమిటి నాయకులు స్పష్టం చేసారు. కల్లూరు ఏఎంసీ కార్యాలయంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏఎంసీ చైర్మెన్ భాగం నీరజా దేవి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రైతు పండించిన సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించి అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందన్నారు. రైతులు ఇబ్బంది పడుతన్నా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పట్టించుకోవడం లేదని కవిత పేర్కొనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు రైతు సంక్షేమం కోసం, జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలకు నియోజకవర్గంలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విశేషమైన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. టీఆర్ఎస్ పాలనలో రైతుకు ఒరిగింది ఏమీలేదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్లో ఉండే పరిపాలన చేశారని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్లో జైలుకు వెళ్ళి వచ్చిన కవిత, మళ్ళీ వచ్చి నీతులు చెబుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏసుగు సత్యంబాబు, పాప బత్తిని నగేష్, భాగం ప్రభాకర్రావు, ఆళ్ళకుంట నరసింహారావు, జిళ్ళేళ్ళ కృష్ణారెడ్డి, దామాల రాజు,తురాబుఅలీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రప్రథమ సోషలిస్టు నాయకుడు లెనిన్

**ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి పగడాల శివ**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22(జనంసాక్షి):**
కమ్యూనిస్టు యోధుడు, కార్మిక వర్గ రాజ్య స్థాపకుడు కామ్రేడ్ లెనిన్ అని, ఆయన జయంతి రోజే మన దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భవించిందని పోచంపల్లి ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి పగడాల శివ, మండల నాయకులు గోరుగంటి ముత్యాలు అన్నారు. లెనిన్ జయంతి మరియు సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం సందర్భంగా మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం దంతూర్ గ్రామంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ, ముత్యాలు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో వచ్చిన పెద్ద మార్పు రష్యా విప్లవమని, అందులో ప్రధాన పాత్రధారి లెనిన్ అని, 1917లో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రధాన నాయకుడు. రష్యన్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ (బోల్షెవిస్ట్ రష్యా) దేశానికి మొదటి అధినేతగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో పోతగాళ్ల నర్సింహులు, పాక లింగస్వామి, కొత్త యాదయ్య., గంగ దారి అంజయ్య, డాక్టర్ సైదులు, సిద్ధగోని మల్లయ్య, కొత్త సత్తయ్య, పగడాల సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కోవాలి

- ప్రాథమిక హక్కులకు తూట్లు పొడుస్తున్నారు...
- యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడాలి...
- రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకం కావాలి...
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు.. పిల్లి సుధాకర్



**చర్ల, ఏప్రిల్ 22, జనంసాక్షి**
అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కొంటూ, భారత రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకమై అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. చర్ల మండల పరిధిలోగల లింగాపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గానికి చెందిన జాతీయ మాల మహానాడు నాయకుడు కొంగూరు సత్యనారాయణ ఇంట్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తండ్రిగారైన మాల మహానాడు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎడెల్లి చంద్రం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చర్ల మండల కేంద్రంలో జరిగిన జాతీయ మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాదం కోసం అంబేద్కర్ వాదాన్ని విచ్చిన్నం చేయడానికి మనువాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీనిని జాతీయ మాల మహానాడు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచి అస్థిరతకు బాటలు వేస్తున్నారని,రాజ్యాంగం లోనే మన హక్కుల పేజీని ఒక్కొక్కటిగా చింపేస్తున్నారని ఆరోపించారు. యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ వాదులు రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అసొద భాస్కర్, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయ, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ నాయకులు గుడివాడ రాము, దాసరి అశోక్, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కెండెం రాము,భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయరావు, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల వరప్రసాద్, బూర్గంపాడు నియోజకవర్గ నాయకులు పల్లంటి హరీష్, కూరపాటి దాస్, బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ సాంబశివరావు,బర్ల చింటు,బోళ్ల నాగేశ్వరరావు, బిల్లా రవి, గుడిపిటి సంతోష్, జిల్లా యువజన సంఘం నాయకులు మెల్లం పురుషోత్తం,ఉండేటి సృజన్,మహబూబాద్ జిల్లా నాయకులు వెంకటాద్రి, చిన్న హరి,చర్ల మండల నాయకులు కొంగూరు ప్రదీప్, తడికల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన రేస్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన రేస్ ఐఐటి కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



కోదాడ,జనంసాక్షి: రాష్ట్రస్థాయిలోనే రేస్ ఐఐటి కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్తాచాటారు. మంగళవారం కోదాడలోని రేస్ ఐఐటి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ రేస్ కళాశాల విద్యార్థి వంగవేటి అక్షయ ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిందని కొనియాడారు. 467 మార్కులతో ద్వితీయ స్థానంలో చిత్తార చరణ్, శ్రీ తేజ, జీడిమెట్ల లేఖనా రెడ్డి, ముక్కు చరణ్ సాయి గౌడ్ నిలిచారని తెలిపారు. రెడ్డిమల్ల భార్గవి 466 మార్కులు, మా రెడ్డి మణిదీప రెడ్డి 465 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు ఉప్పెల్లి అలేఖ్య 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. షేక్ సుహానా 432 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఈగోటి సన్నీ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించారు. జనగం తేజస్వి 991, కట్టమూరి కీర్తన 990 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో పారేల్లి వర్షిత 975, దేవారం కీర్తన రెడ్డి 974 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. రానున్న జేఈఈ అడ్వాన్స్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్, ఎఫ్ సెట్ ఫలితాల్లో విద్యార్థులు ముందంజలో ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రియ ఎరువులతోనూ అధిక దిగుబడులు

## సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు శ్రవణ్ కుమార్

చింతపల్లి ఏప్రిల్ 22(జనం సాక్షి)
రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు వినియోగం పెంచాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు...చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి పి.యమ్ ప్రణామ్ పథకం లో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన సదస్సును నిర్వ హించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడి భూసారాన్నిపెంచుకోవాలని రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని అప్పుడు తిండి గింజలు కూడా దొరకడం కష్టమవుతుందని అన్నారు.భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు..పత్తి కొనుగోలు విషయం లో రైతులు జాగ్రత్తలు పాటించాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోకూడదని, లైసెన్స్ వున్న డీలర్స్ వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన కొనుగోలు బిల్ ను సీజన్ అయ్యేవరకు జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏడిఏ శ్రీలక్ష్మి, ఏవో శ్రావణ కుమారి, ఏఈఓ,ఎస్,మద్రాస్ పర్టలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ మేనేజర్ రామారావు,మౌనిక పర్టిలైజర్ మాల్ డీలర్ పూల యాదయ్య, పుల్లారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు...





## శ్రీ చైతన్య లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :
మండలం లోని స్థానిక పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24న నిర్వహించే శ్రీచైతన్యోత్సవ 2025లో భాగంగా, ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన ప్రారంభ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ కళవతి మాట్లాడుతూ రక్తదానం ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయవచ్చని మీరు ఇచ్చిన రక్తం ఆపదలో ఉన్న వేరొకరి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఖమ్మం మెడికల్ కళాశాల సంచాలకులు డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు రక్తదానం వేరొకరి జీవితంలో వెలుగు నిలుపుతుందని తెలిపారు.కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నారని, ఈ రక్తం ని అవసరమైన వారికి అందజేస్తున్నామని, ఈరోజు 104 మంది విద్యార్థులు రక్తదానం చేశారని, రక్తదానం చేసిన విద్యార్థులను అధ్యాపకులను, యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, డి ఐ ఓ చందు నాయక్, పాతాళజీ ప్రొఫెసర్ జోష్నా, కళాశాల డీన్ డాక్టర్ సుదర్శన్,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ , ఏవో వైశాలి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోర్డినేటర్ శ్రీకుమార్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ హరిప్రసాద్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది రహీం, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మంగళ గౌరీ దేవిగా రేణుక ఎల్లమ్మ దర్శనం

కనగల్లు, ఏప్రిల్ 22 (జనంసాక్షి)
ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు మంగళవారం శ్రీ మంగళ గౌరీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు.. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి కుంకుమార్చన చేశారు.





## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం

చింతకాని, ఏప్రిల్ 22 (జనంసాక్షి)
చింతకాని మండల పరిధిలో లచ్చగూడెం ఉన్నటువంటి కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరా లలో ప్రభంజనం సృష్టించారు. విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి మార్కులతో రాష్ట్రస్థాయిలో నిలిచారు. కస్తూర్బా గాంధీ బాలికలు మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థునులు ఆర్. నాగ కోటేశ్వరి 462/470ఎంపీసీ , ఎం. సాయి భాను460/470ఎంపీసీ , కీర్తి 460/470 ఎంపీసీ , బి హారిక 437/470 బైపీసీ , సి హెచ్ కావేరి బైపీసీ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కే హర్షశ్రీ 982/1000 ఎంపీసీ, ఎం కిరణమై, 975/1000 ఎంపీసీ, ఎం హేమలత 960/1000 బైపీసీ, పి అనుష్క 950/1000 బైపీసీ . కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ కాంతకుమారి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి



కోదాడ,జనంసాక్షి: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత ఏర్పడుతుందని, దీంతో సకాలంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహ కులు విక్రయిం చలేకపోతున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో హమాలీలకు కూలి రేట్లు పెంచకపోవడంతో వారు మధ్య దళారుల వద్దకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారని, మధ్య దళారులు హమాలీలకు ఎక్కువ మొత్తంలో కూలీ చెల్లిస్తున్నారని దీంతో వారు అటువైపు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నార న్నారు. దీనివల్ల కొనుగోలు కేంద్రాలు ధాన్యం నిలవ ఉండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నా రని అన్నారు. అంతేకాకుండా మిల్లులు వద్ద తరుగు పేరుతో కోత విధిస్తూ రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇబ్బందికి గురి చేస్తున్న మిల్లర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటిన

# పాలవరం విద్యార్థి

## అభినందించిన గ్రామస్తులు





కోదాడ,జనంసాక్షి:
రాష్ట్రస్థాయిలో మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పాలవరం విద్యార్థిని షేక్ నౌషీన్ తండ్రి షరీఫ్ సత్తాచాటారు.ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రంలోనే తమ కుమార్తె అత్యుత్తమ ర్యాంకు సాధించిందని కొనియాడారు.మరోవైపు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పనస వీరలక్ష్మి మదర్ ఆఫ్ మాధవి 989 మార్కులతో రాణించారు.వీరితో పాటు మరో నలుగురు విద్యార్థులు మంచి మార్కులతో రాణించి పాలవరం ప్రజల మన్ననలు పొందారు.రానున్న జేఈఈ అడ్వాన్స్,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్,ఎఫ్ సెట్ ఫలితాల్లో విద్యార్థులు ముందంజలో ఉండాలని పలువురు గ్రామస్తులు కోరారు.గ్రామంలోని సోషల్ మీడియా గ్రూపులలో విద్యార్థుల ఫలితాలను కొనియాడుతూ పలువురు అభినందనలు తెలిపారు.

# లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలి:ఎంపీడిఓ

**మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) తేళ్లూరి శ్రీనివాస రావు అన్నారు.మంగళ వారం మండల అభివృద్ధి కార్యాలయంలో మణుగూరు మండలంలోని అన్ని బ్యాంకు శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువత స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత పాటించాల్సిన



అవసరాన్ని అధికారులు స్పష్టంగా వివరించారు. అర్హులైన ప్రతి అభ్యర్థికి సముచిత న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగుండాలంటే వృత్తి ఉద్యోగం ఉపాధి అవకాశాలతో ముడిపడి ఉంటుంది.ఒక యూనిట్ వల్ల ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతారు. అలాంటి వారికి అధికారులు బ్యాంక్ మేనేజర్లు నిరుద్యోగ యువతి యువకులకు చేయూతనిచ్చి ఆర్థిక వ్యవస్థ బలపడేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు ఫీల్డ్ ఆఫీసర్లు మండల పంచాయతీ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 466 మార్కులు సాధించిన రావుల శశాంక్



**గుర్రంపోడు ఏప్రిల్ 22 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ప్రథమ సంవత్సరం ఫలితాలలో గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి రావుల ఏడుకొండలు (టీ.కే)గౌడ్ కుమారుడు రావుల శశాంక్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాలలో చదివి ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన ప్రతిభను చాటాడు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి తన ప్రతిభను చాటిన రావుల శశాంక్ ను పలువురు అభినందించారు.




## ఎ28న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహాధర్నా -పాదయాత్రను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

రామన్నపేట, ఏప్రిల్ 22 (జనంసాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్త ప్రజా సమస్యలపై 28న సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహా ధర్నా -పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం బట్టల కేంద్రం లోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నవి. ఏండ్ల తరబడి ప్రజా సమస్యలు పేరుకుపోయి ఉంటే చోద్యం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలగూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, ఎండీ రషీద్,గొరిగే సోములు,తౌలుపునూరి శ్రీనివాస్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ విద్యార్థుల ప్రభంజనం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె.వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ కె.సత్యంబాబు తెలిపారు.ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో సిహెచ్.ఉమామహేశ్వరి 468, ఎండి.సానియా 468, డి.ఉదయశ్రీ 467, పి.జీవన్ రెడ్డి 467, ఎస్.ప్రశాంతి 467, ఏ.రమ్యశ్రీ 466, కె.హర్షిత 466, కె.సంజన 466, ఎన్.భవ్య శ్రీ 466,ఎస్.శశికాంత్ 466, జె.సన్నీ 465,యు.వినయ్ 465, వి.గణేష్ 464, కె.పావని 463,వి.శివప్రసాద్ 463, బి.ఆకాంక్ష 462,జి.వినయ్ 462, ఆర్.చందు 462, కీర్తన 462, లక్ష్మీ ప్రసన్న, మౌనిష, థామస్ రెడ్డి 461, బి.ప్రవల్లిక, బి.మనీషా, డి.గణేష్, ఎల్.హరీష్, ఎస్ కె.ఆయుషా బేగం 460 మార్కులను సాధించినట్లు తెలిపారు. బైపీసీ గ్రూపులో పి.అఖిల 434, బి.రుషిక 429, పి.లక్ష్య 429,



కె.వైష్ణవి 426 మార్కులను సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో పి.వసంత కుమార్ 996, ఎస్.కె. ఆయుషా తరన్నుమ్ 993,పి.వైనవి 992, ఎస్.కె.సాబా తరన్నుమ్ 991, వి.కళ్యాణి 991, కె.వైష్ణవి 990, బైపిసి గ్రూపులో కె. సాత్విక 990, పి.వెంకటేష్ 987, ఎస్ కె.సానియా 986, ఎస్.కె మాహీన్ ఫిర్దోస్ 980 మార్కులను సాధించినట్లు తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు అత్యధిక ఏ గ్రేడ్ లను సాధించినట్లు తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 125 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులను, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 80 మంది విద్యార్థులు 900కి పైగా మార్కులను సాధించినట్లు చెప్పారు.అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులను అభినందించిన వారిలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

చింతపల్లి ఏప్రిల్ 22(జనం సాక్షి) చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ కళాశాలల విద్యార్థు లు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్స్ ఆమ్తుల్ జమాల్ అస్రా తెలిపారు. మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రతిభను చాటారు.. మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీలో డి స్పందన 420 , బైపిసి లో జె అంజలి 334, సీఈసీలో కె శిరీష 360 మార్కులు సాధించారు... ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎస్ అంజలి 846, బైపీసీలో ఆర్ దీక్షిత 886, సీఈసి లో ఎన్ దీపిక 794 మార్కులు సాధించారు...



# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితది కాదు

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

**పదేళ్ల మోసపూరిత హామీలతో అధికారం చలాయించి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి అనేక కుంభకోణాల్లో ఉండి ఈనాడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం, ఏప్రిల్ 22(జనంసాక్షి)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీని మీ పదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క పని ఏ ఒక్క హామీని నెరవేర్చని మీరు ఈరోజు తైతక్క మాటలు మాట్లాడుతూ కాలం ఎల్లపుచ్చుకుంటున్నారు మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు మీ మాజీ మంత్రులు మీ మాజీ ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్రా నికి చేసింది ఏమీ లేదు మీరు పదేళ్ళు రాజ బోగాలు అనుభవించే ఈనాడు రాష్ట్రాన్ని అభాసు పాలు చేసి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దేవాలయం మల్ల ఖమ్మం వచ్చి కలబొల్లి మాట లు చెప్పి ప్రజలను మాయపుచ్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని మీకు ఆల్రెడీ బుద్ధి చెప్పామని ఇలాంటి వ్యవహారాలు మానుకుంటే వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివి జన్ అధ్యక్షురాలు సుగుణ, 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి, 39వ డివిజన్ అధ్యక్షు రాలు చంద్రిక, మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి, గుంటి భవాని, బలుసు లక్ష్మి, నసీమా, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఎన్ఆర్ఎస్ కాలేజ్

❍ మొదటి బ్యాచ్ లోనే స్టేట్ ర్యాంకులు సాధించిన సంస్థ



**కోదాడ,జనంసాక్షి:** మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎం పీ సీ విభాగంలో కొమ్మినేని సంతోష్, పీ. అమృత సుధ వర్షిణి లు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఎల్. రక్షిత, శరణ్య లు 467 లు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన హర్షిత, ప్రాచీ లు 465, యశశ్విని, సౌజన్య, జస్వంత్ లు 464, బీ. గణేష్ 463, దీక్షిత 462, సింధు శ్రీ , శ్రీజిత 461, ప్రలేక్య 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎం పీ సీ విభాగంలో కే. గాయత్రి 988 , ప్రవల్లిక రెడ్డి లు 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు. బైపీసీ విభాగంలో పీ. పల్లవి 986 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ యర్రమాసు మనోహర్ రెడ్డి, కరెస్పాడెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లలో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారన్నారు. అదే విధంగా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 207, 1450 ర్యాంకులను సాధించారని ఈ విజయాలు తమకు గర్వకారణమని తెలిపారు. తమ అధ్యాపకుల కృషి, అంకితభావం, విద్యార్థుల పట్టుదలతో ఈ విజయం సాధ్యమైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ) , క్యాంపస్ ఇన్చార్జి పీ. యెన్. ఆర్, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన దుగ్యాల మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ శ్రీనయ్య**



**పి.ఏ.పల్లి (జనంసాక్షి):** మండలం దుగ్యాల మోడల్ స్కూల్ నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల దుగ్యాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగంలో జి.మురళి 978/1000, ఆర్ నాగమణి 964/1000,ఎంపీసీ విభాగంలో ఓ.బిందు ప్రియ 951/1000,బి.మనోజ్ 927/1000, సీఈసీ భాగంలో ఎం భార్గవి 863/1000, జి చైతన్య 848/1000, మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.దీపిక 423/470, ఎం.వినయ్ 407/470, బైపీసీ విభాగంలో శివకుమార్ 336/440, ఎన్.శ్రావణి 324/440,సీఈసీ విభాగంలో ఎన్.వంశీ 448/500 మార్కులతో సత్తా చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నకిరేకంటి శ్రీనయ్య మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## మొదటి సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో మెరిసిన దివ్యశ్రీ



**చింతలపాలెం (జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామానికి చెందిన పోతుల దివ్యశ్రీ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించింది,శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ బొంగులూరు క్యాంపస్ లో చదివినది,తాను పదవ తరగతి నడిగూడెం గురుకుల పాఠశాలలో చదివి 9.3 gpa సాధించింది,కుటుంబంలో తండ్రి వృతిరీత్యా ఆటో డ్రైవర్, తల్లి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోసించు కుంటున్నారు, తనకు ఒక చెల్లెలు,తమ్ముడు ఉన్నారు. మంచి మార్కులు సాధించినందుకు గాను తోటి విద్యార్థులు, బంధువులు,గ్రామస్తులు ప్రశంశించారు.





## వాహనాల వేలం ద్వారా 3,16,240/-

దేవరకొండ, ఏప్రిల్ 22(జనం సాక్షి)

దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వాహనాల వేలంలో మొత్తంగా 3,16,240/- రూపాయలు సమకూరినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ శ్రీనివాసులు తెలిపారు.ఇందులో ఎంవిఐ అప్సెట్ ధర 1,77,000/- వేలం మొత్తం 2,68,000/-, అదనపు జీఎస్టీ 48,240/-రూపాయలు సమూకు రాయని అన్నారు. ఈ వేళలో 13 వాహనములు వేలం జరిగాయని పేర్కొన్నారు.అనంతరం 2200 నల్ల బెల్లం మరియు పట్టికను ధ్వంసం చేసి, వివిధ కేసుల్లోని ముగ్గురు వ్యక్తులను బైండొవర్ చేసినట్లు తెలిపారు.

## రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేరాల ప్రకాష్



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** రజక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూదాన్ పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు చేరాల ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి మంగళ వారం రోజున నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం లోని రజకుల ఐక్యతను కాపాడుతూ వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేయ డంతో పాటు రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించేందుకు గాను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎండ తీవ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

**పెన్ పహాడ్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మండల కేంద్రంతో పటు గ్రామాలలోని ఎండ తీవ్రత, వడదెబ్బ నుండి కాపాడుకోవడాని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచాలం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనికిచేసి జాతీయ ఆరోగ్య కార్యక్రమంపై సిబ్బందితో సమావేశం నిర్వహించి సిబ్బందికి విధివిధానాలపై దిశానిర్దేశం చేసి మాట్లాడుతూ,ఓ ఆర్ ఎస్ డిపో హెూల్డర్స్ ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ పాకెట్లను ప్రజలకు అందించాలని తెలిపారు. అందుబాటులో లేని సమయంలో తయారీ విధానాన్ని వారికి అవగాహన కలిగించాలని, ఈ హెచ్ ఎమ్ ఐ ఎస్ అప్డేట్ చేయాలని రిపోర్టులో పెండింగ్ లేకుండా పోర్టల్ నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు .





## ఐపీఈ -2025 ఫలితాల్లో శ్రీనిధి విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మంగళ వారం వెలువడిన ఇంటర్మీడి యట్ వార్షిక పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని శ్రీనిధి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ గ్రూపులో ఎస్ డి.సమీరా తబస్సుమ్ 468, ఎస్ కె.సమీరా 467, ఎస్ కె.అఫ్రాన 467, జి.నవ్య 467, డి.సౌజన్య 466, కె.కీర్తన 465, కె.నందిని 465, పి.గణేష్ 464,బి.మానస 464, పీ.రేవతి 462 మార్కులను సాధించినట్లు తెలిపారు. బైపీసీ గ్రూపులో డి.నేహ 436, డి.కావేరి 434,ఎం.తేజశ్రీ 433, టీ.మమత 433 మార్కులను సాధించినట్లు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ గ్రూపులో పి.సాహితీ 993,ఎస్ కె.సన 993, బి.తేజ 993, ఎండి.ఇమ్రాన్ 993, ఎన్.లక్ష్మీ ప్రసన్న 990, బి.సాయి దీపక్ 990 మార్కులను సాధించినట్లు తెలిపారు. బైపిసి గ్రూపులో ఎం.శిరీష 993, పి.చందన 989, టీ.సౌమ్యశ్రీ 982, ఆర్.భవాని 974, నాగచైతన్య 970 మార్కులను సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సాయిప్రియ, దివ్యశ్రీ టాప్ ర్యాంక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో అమ్మాయిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి రాములు ధనమ్మ దంపతుల కుమార్తె బొడ్డుపల్లి సాయిప్రియ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 971 మార్కులను సాధించింది, బొడ్డుపల్లి సాయి ప్రియ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున కాన్సెప్ట్ గ్రామర్ హై స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం హైదరాబాద్ ఆదిభట్ల లోని నారాయణ కళాశాలలో చదివారు. అదేవిదంగా చెలమల మల్లేష్ నాగమణి దంపతుల కుమార్తె చెలమల దివ్యశ్రీ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 970 మార్కులను సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. చెలమల దివ్యశ్రీ మిర్యాలగూడ పట్టణంలో 10వ తరగతి పూర్తి చేసింది. ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు మాట్లాడుతూ ఇంటర్ లో మంచి మార్కులు సాధించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కష్టపడి మరెన్నో విజయాలు సాధించాలని పట్టుదలతో ఉన్నారని తెలిపారు.





# ఇంటర్ ఫలితాల్లో గ్రామీణ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే, ఎస్సీ, ఎస్టీ బాలికల గురుకుల కళాశాల, శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంగళవారం వెలువడిన పరీక్షా ఫలితాల్లో అధిక మార్కులు సాధించడంతో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సంతోషం వ్యక్తం చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ద్వితీయ సంవత్సరం పి.శైలజ బైపిసిలో 989, బి. హేమలత ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 988, జి జ్యోస్న ద్వితీయ సంవత్సరం సీఈసీ 967, జ్ఞానేశ్వరి ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 462 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి తెలిపారు. ఎస్సీ బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి. ఇందూ 986, జే. సరిత 986, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏ. రక్షిత 976, ఆర్. ప్రవళిక 974, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో, బి. స్వాతి 456, ఏ. శ్రుతి 455, ప్రథమ సంవత్సరం బైపీసీలో రచన 436, సుస్మిత 436, జ్యోతి 436 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు తెలిపారు. ఎస్టీ బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి. నవ్య 933, ద్వితీయ సంవత్సరం బైపీసీలో అనూష 895, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో హన్సిక 436, బైపీసీ ప్రసంలో శిరీష 418 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారద తెలిపారు. శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో, డి. శివసాయి కుమార్ రెడ్డి 917, ద్వితీయ సంవత్సరం బైపీసీలో కే అనూష 905, ద్వితీయ సంవత్సరం సీఈసీలో కె. సాయి 909, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి. రాజు 424 మార్కులు సాధించినట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం అందించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గురుకుల పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



## నర్సరీలను పరిశీలించిన డిఆర్డిఓ శేఖర్ రెడ్డి

గుర్రంపోడు ఏప్రిల్ 22 (జనంసాక్షి)
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం వట్టికోడు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి నర్సరీని మంగళవారం డిఆర్డిఓ శేఖర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు నాటుటకు సిద్ధంగా ఉంచాలని ఆయన అన్నారు.నర్సరీలోని మొక్కలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు గ్రామ కార్యదర్శి సూదిని శేకర్ రెడ్డికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మ, ఏపీవో కంచర్ల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో జి.మనో వర్షిత 468, డి.సిరి 468, ఆర్.సిద్ధార్థ 468, ఎండి.సాదియా 467, బి.శ్రీవర్ష 466, జి.శ్రీనిఖ 466, అశువర్ధన్ రెడ్డి 466, ఎండి.ముస్కాన్ 466, ఎండి అజీజ్ యుఆర్ రెహమాన్ 466, ఎస్.శ్రీలక్ష్మి 465, ఎస్.నిహారిక 465, జి.లాస్య 465, ముజ్ తబాఖాన్ 465 మార్కులను సాధించినట్లు తెలిపారు. 460కు పైగా మార్కులను 46 మంది, 450కు పైగా మార్కులను 70 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.బైపిసి గ్రూపులో జె.శ్రీనిత్య 432, ఎం.విజిత 430, జె.మానస 430 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో కె.యామిని 992, వి.బిందు మాధవి 991, అమిత్ సూర్య 989, బి.రిషిక 989, టీ.అమూల్య 988, ఎస్.నక్షత్ర 988, జి.తేజశ్రీ 987, శ్రీ హన్సిత్రశ్రీ 987, హన్సిని 986, ప్రియదర్శిని 985, కె.సింధూర 984, కావ్యశ్రీ 982, బి.లాస్య 982, ఉజ్వల్ 981 మార్కులను సాధించినట్లు చెప్పారు. 980కి పైగా మార్కులను 13 మంది, 950కి పైగా మార్కులను 43 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.బైపిసి గ్రూపులో టీ.తరుణ్ 983, జెవి. అవినిష్ 980 మార్కులను సాధించారని చెప్పారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధన కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైభవంగా శివపార్వతుల రథోత్సవం

చౌటుప్పల్, ఏప్రిల్ 22(జనం సాక్షి):
మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రథోత్సవం నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక రథంపై ప్రతిష్టించి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.రథానికి భక్తులు ఎదురేగి నీళ్లు ఆరబోసి మంగళ హారతులతో స్వాగతం పలికారు. రథోత్సవంలో భాగంగా భజన బృందాలు నృత్యాలు మధ్య రథోత్సవం నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, భీమిడి ప్రదీప్ జీ, బోడిగే ఆనంద్ గౌడ్, రాచకొండ నర్సింహ, చేవెళ్లి శివ కృష్ణ,ఢిల్లీ జగన్ రెడ్డి,ఎర్ర విక్రమ్, లగ్గాని శివ శంకర్,ఉప్పు చిన్ని కృష్ణ,ఉప్పు ఆంజనేయులు, ఉప్పు నరసింహ, రాచకొండ మహేష్,రాచకొండ సురేష్ ,గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష ఫలితాలలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్,ఏప్రిల్ 22 (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ తెలిపారు. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో మూడవ స్థానంలో నిలిచిందని, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సహస్ర 982 మార్కులతో నల్లగొండ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి స్థానం సాధించిందని బైపీసీ విభాగంలో పి నాన్సీ 971 మార్కులతో నల్లగొండ జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిందని, కాలేజీ మొత్తం పర్సంటేజీ 64.58, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కళాశాల అధ్యాపక సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ కళాశాల ఎజిఎమ్ సోమిరెడ్డి తెలిపారు.ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు దేదీప్య 468 మార్కులు, సాత్విక 467 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని అన్నారు. బైపిసి గ్రూపులో స్టాలిన్ 437 మార్కులు సాధించినట్లు చెప్పారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో గంగోత్రి 995 మార్కులు, రిజ్వాన్ 992 మార్కులతో టాపర్లుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## లాభసాటిగా ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి



చింతలపాలెం(జనంసాక్షి)
ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని ఉద్యాన పట్టుపరిశ్రమ సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్ అన్నారు,మండల పరిధిలోని అడ్లూర్ రెవిన్యూ శివారు గ్రామంలో మధిర మహానంద రెడ్డి,2022సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి నూతనంగా మొదటి సారి గెలలు కోసే కార్యక్రమంను మంగళవారం అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు 21000 రూపాయలు ధర పలుకుతుందన్నారు.ఆయిల్ పామ్ తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి,అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. న ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ అధికారిని ప్రదీప్తి,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్ రెడ్డి,ఫీల్డ్ ఆఫీసర్ సాయి,క్షేత్ర సహాయకులు సురేష్, రవి,రైతులు మాజీ ఎంపిటిసి మైల నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,రైతులు బ్రహ్మ రెడ్డి,మహానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రతిభ

కనగల్లు, ఏప్రిల్ 22 (జనం సాక్షి)



కనగల్ మండల కేంద్రంలోని అక్కెనపల్లి వెంకటేశ్వరరావు మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను మీనాక్షి 989, నీలకంఠం కీర్తి 942, బైపిసి విభాగంలో శీలం పూజిత 948, మెరుగు లక్ష్మీ ప్రసన్న 942, సిఇసి విభాగంలో వట్టి కోట గౌతమి 903, షేక్ అంజు మ్ 902, లు మెరుగైన ఫలితాలు సాధించినట్లు అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యనభ్యసిస్తున్న ఎంపీసీ 470 మార్కులకు గాను నర్సింగ్ సాత్విక్ 450, కూరెళ్ల తేజ 439, దొమ్మేటి దీపిక 438, బండారు స్వాతిక 436, బైపీసీలో బొప్పాని స్పందన 398 లను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ థామస్ తెలియజేశారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

### నాగార్జున స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..



**చింతపల్లి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు కరస్పాండె%శీ%ట్ పులిరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని మంత్రముగ్ధుల్ని చేశాయి... ఈ సందర్భంగా పులి రాజ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు పాటించాలన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యా ను అందించి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకునే విదంగా తీర్చిదిద్దడం మా పాఠశాల ప్రత్యేక అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యండి.అంజద్ అలీ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య పరిరక్షణకు పోరాటం

### హలో విద్యార్థి 25న ఛలో ఖమ్మం



**కారేపల్లి, ఏప్రిల్22( జనంసాక్షి) :**
ప్రభుత్వ విద్యతోనే సమాజంలోని వివక్షత పెకిలించటం సాధ్యమని, ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ లు ఉద్యమిస్తున్నాయని డీవైఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులు చింతల రమేష్అన్నారు. ఖమ్మంలో ఈనెల 25,26,27 తేదీలలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల జయప్రధానికి కారేపల్లి మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి ఖమ్మంలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుతున్నాయన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 33 జిల్లాల ప్రతినిధులు వస్తున్నారనిస వీరితో పాటు రాష్ట్ర, సెంట్రల్ యూనివర్సిటీల నుండి ఎంపికైన ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మహాసభలలో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై,సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనకు ఉద్యమాల గుమ్మం ఖమ్మం కానుందన్నారు. రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా ఏప్రిల్ 25 వేలాదిమంది విద్యార్థులతో విద్యార్థి మహాప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని , విద్యార్థి లోకం అధికుగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైయఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు దొంతు గణేష్, ఉపేంద్రచారి, సాయి, జగదీష్, జానీ, నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు నేత పోతర్ల ప్రసాద్ మృతి

### కార్మిక పోరాటాలలో చురుకైన పాత్ర పోషించిన ప్రసాద్



**కారేపల్లి, ఏప్రిల్ 22( జనంసాక్షి) :**
మున్సిపాల్టి వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) పోతర్ల ప్రసాద్(38) సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనతుదిశ్వాస విడిచారు. ఖమ్మం మున్సిఫల్ కార్పొరేషన్లో కార్మికుడిగా పని చేస్తూ ఖమ్మం టూటౌన్శాఖ సభ్యుడైన పోతర్ల ప్రసాద్ మృతదేహానికి మంగళవారం కారేపల్లి మండలం మాణిక్యారంలో అంత్యక్రియలు జరిగాయి. ప్రసాద్ మృతదేహాన్ని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావులు పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ప్రసాద్కు భార్య యకమ్మ, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులు పోతర్ల సూరమ్మ, రాములు పార్టీ కమిట్మెంట్ ఉన్న కార్యకర్తలు. అన్న పోతర్ల నాగేశ్వరరావు మాణిక్యారం శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా జరిగిన సంతాపసభలో నాయకులు మాట్లాడుతూ ప్రసాద్ కుటుంబం అంతా సీపీఐ(ఎం) సభ్యులుగా కొనసాగుతూ చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ కార్మికుడిగా వెళ్లిన పోతర్ల ప్రసాద్ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఇచ్చే ప్రతి పిలుపులో భాగస్వామిగా ముందుండేవాడన్నారు.



అనంతరం ప్రసాద్ అంత్యక్రియలు ప్రజలు భారీగా తరలి వచ్చారు. నివాళ్లు అర్పించిన వారిలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరపటి సీతారాములు, కొండబోయిన ఉమావతి, మాజీ సర్పంచ్ భూక్య రంగారావు, వివిధ పార్టీల నాయకులు మేకల వీరన్న, కొర్లపాటి కఋష్ణమూర్తి, ధరావత్ వికాస్, చాగంటి వెంకటేశ్వర్లు, భూక్యచాంది, జ్యోతి, సైదా, లింగయ్య, కోటేశ్వరరావు, ఐలయ్య, గోపాలు, రామక అప్ప, మల్లయ్య, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



# వడ దెబ్బకు మహిళ మృతి

**కారేపల్లి, ఏప్రిల్22( జనంసాక్షి) :**
చేను పనులకు వెళ్ళిన మహిళ వడ దెబ్బ తగిలి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో మంగళవారం చోటుచేసుకుంది. బాజుమల్లాయిగూడెంకు చెందిన అర్వపల్లి దేవేంద్ర(48) కూలీ పనులకు వెళ్తుంది. ఈక్రమంలో సోమవారం పనులు వెళ్ళి వచ్చిన దేవేంద్రకు వడ దెబ్బతగిలి వాంతులు అయ్యాయి. ఇంటి వద్దనే వైద్య చేయించుకుంటున్న అమెకు పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త శ్రీను, ఇద్దరు కుమార్తులు ఉన్నారు. చిన్న కూతురు వివాహం మే 9న జరగనుండగా తల్లి దేవేంద్ర మృతి చెందటంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు కలిచివేసింది. దేవేంద్ర మృతితో గ్రామంలో విషాదచ్చాయలు నెలకొన్నాయి.



# ప్రజాసమస్యలు కన్న పదవి కాపాడుకోవటానికే తపన

### బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కదలిరండీ
### మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్

**కారేపల్లి, ఏప్రిల్22( జనంసాక్షి) :**
ప్రజా సమస్యల పరిష్కారం కన్న తమ పదవులు కాపాడుకోవటానికి ప్రభుత్వ పెద్దలు తపన పడుతున్నారని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ విమర్శించారు. ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25వ అవిర్భావ బహిరంగసభకు జయప్రదానికి కారేపల్లిలో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలలో తీవ్ర అసంతృప్తి మొదలైందన్నారు. 10 ఏండ్లు సుఖశాంతులలో ఉన్న ప్రజలను కాంగ్రెస్ పాలనలో కష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులను కాపాడుకునేందుకే సమయం మొత్తం వెఛా చేస్తున్నారని. బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల పార్టీ అని అలాంటి పార్టీకి ఆవిర్భావ సభను పండగ ల చేసుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణి మండలం నుండి 2వేల మంది హాజరు సన్నాహం చేస్తున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, నాయకులు జడల వెంకటేశ్వర్లు, హన్మకొండ రమేష్, బుడిగ ప్రభాకర్, అజ్మీర నాగేశ్వరరావు, ధర్మసోత్ శంకర్, జర్పల హచ్చు, బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.